నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

ములుగు

జయశంకర్ భూపాలపల్లి

బుధవారం 29 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 29, 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | 3


‘వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ ప్రజల మనిషి.. వరంగల్ నగరాభివృద్ధి కోసం ఆయన అడిగినవి పెద్ద కోరికలేం కావు.. అన్నింటినీ పూర్తి చేసుకుందాం.. వరంగల్ నగరంలో ఆటోల వెనుక దాస్యం మా ధైర్యం అని ఉంటదని హైదరాబాద్‌లో నాకో మిత్రుడు చెబుతుండె. ఆయన చీఫ్‌విప్ అయినా హైదరాబాద్‌లో ఒక్క రోజు కూడా ఉండడు. హనుమకొండలోనే ఉంటడు. నన్నపునేని నరేందర్ చిన్నస్థాయి నుంచి ఎదిగిండు. వినయ్‌భాస్కర్, నరేందర్ టైగర్లలాంటోళ్లు.. మీ చేతుల్లో కలిసి పెరిగిన సొంత బిడ్డలు. మీకు సేవ చేసేందుకు అందుబాటులో ఉంటరు. వీరిద్దరిని మీరే కాపాడుకోవాలె.. తప్పకుండా గెలిపించుకోవాలె’ అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. నగరంలోని కేఎంసీ క్రీడామైదానంలో మంగళవారం నిర్వహించిన వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు.

-వరంగల్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- వినయ్ భాస్కర్, నరేందర్ మీ బిడ్డలు
- ఇక్కడ బీసీ బిడ్డలను ఆదరించాలె
- నగర ప్రజలే వీరిని కాపాడుకోవాలె



సెంటర్ స్ప్రెడ్‌లో..

# వరంగల్ వీరగడ్డ

## ప్రజల్లో ఉండేవాళ్లను గెలిపించుకోవాలె

- ఆకాశాన్ని ముద్దాడే హాస్పిటల్ చాలదా ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడానికి..
- అభివృద్ధిలో హైదరాబాద్‌తో వరంగల్ పోటీ పడుతోందని దాస్యం అంటున్నడు
- ఆయన చీఫ్‌విప్ అయినా ఎప్పుడూ హనుమకొండలో ప్రజల మధ్యే ఉంటడు
- బీఆర్ఎస్‌తోనే ఓరుగల్లు అభివృద్ధి
- వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాదసభలో సీఎం కేసీఆర్





వరంగల్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్, తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్

# ఓరుగల్లు జనజాతర

- తూర్పు, పశ్చిమ ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్
- రెండు నియోజకవర్గాల నుంచి దండులా వచ్చిన ప్రజలు
- కిక్కిరిసిన కేఎంసీ మైదానం
- హోరెత్తిన జై కేసీఆర్, జై బీఆర్ఎస్ నినాదాలు
- నగరదారులన్నీ గులాబీమయం
- సీఎం కేసీఆర్ రాకతో బీఆర్ఎస్‌లో జోష్

మధ్య పేజీలో

ప్రజా ఆశీర్వాద సభతో ఓరుగల్లు జన జాతరను తలపించింది. మంగళవారం నగరంలోని కాకతీయ మెడికల్ కళాశాల మైదానంలో వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల సభ నిర్వహించగా సీఎం కేసీఆర్ ప్రసంగం వినేందుకు జెండాలు, ఫ్లకార్డులతో ర్యాలీగా వచ్చిన వేలాది ప్రజలు, బీఆర్ఎస్ అభిమానులతో ఆ ప్రాంతమంతా గులాబీమయమైంది. వేదికపై కళాకారులతో కలిసి మిట్టపల్లి సురేందర్ ఆటాపాటలు, సభికుల ‘జై కేసీఆర్.. జై బీఆర్ఎస్’ నినాదాలతో కేఎంసీ గ్రౌండ్ మార్మోగింది. ఎన్నికల ప్రచారంలో ఇదే ఆఖరు సమావేశం కావడం, రెండు ప్రాంతాల నుంచి భారీగా రావడంతో కనీవినీ ఎరుగని రీతిలో సభ విజయవంతమైంది. వరంగల్‌ను ఐటీ, ఇండస్ట్రీ, టెక్స్‌టైల్, మెడికల్ సహా అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీతో ప్రజల్లో ఆనందం వెల్లివిరియగా, బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

- వరంగల్, నవంబర్ 28



వరంగల్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు



టేకుమట్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాల పాలైతం..
- వరికోల్‌పల్లి భూసమస్యలు పరిష్కరిస్తా..
- మ్యానిఫెస్టోతో పేదలకు మరింత లబ్ధి
- మరో 5000 మందికి గృహలక్ష్మి
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

10

## ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

- ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా
- అందరి ఆశీస్సులు కావాలి
- విలేకరుల సమావేశంలో బడే నాగజ్యోతి
- ప్రజలు మోసపోతే గోస పడుతరు : ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- కాంగ్రెస్ మైండ్ గేమ్ ఆడుతుంది : మాజీ ఎంపీ సీతారాంనాయక్

5



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బడే నాగజ్యోతి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంనాయక్, చిత్రంలో సమ్మారావు, గోవిందనాయక్